క్లుప్తంగా

ముగిసిన సీబీఎస్ శిక్షణ తరగతులు

ధరూరు: సంక్రాంతి సెలవుల సందర్భంగా మండల కేంద్రంలోని ఆయా చర్చిల్లో ఐదు రోజులుగా నిర్వహించిన చిల్డ్రన్స్ బైబిల్ స్కూల్ (సీబీఎస్) శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. మండలంలోని మార్లబీడు, ర్యాలంపాడు చర్చిలతో పాటు మండల కేంద్రంలోని ఎంబీ షాలేము చర్చి, హోసన్నా మందిరం, కల్వరి చర్చి, మరనాథ విస్వాస సమాజ మందిరం, మందిరాల్లో గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ వారి సహకారంతో చిన్నారులకు వివిధ పాటలకు నృత్యాలు నేర్పించారు. కార్యక్రమంలో పాస్టర్లు నరేష్ పాల్, ప్రభాకర్, కృపరాజ్, అబ్రహం, వలంటీర్లు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

కేటీదొడ్డి: వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి ఉండాలని ఎస్ఐ వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గోకరమయ్య ఉర్సు

అలంపూర్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంపూరలో మంగళవారం గోకరమయ్య ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. దర్గాలో ఫతేహాలు సమర్పించారు.

యాసంగి పంటల సాగుపై అవగాహన

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని చాగాపురం రైతు వేదికలో మంగళవారం రైతులకు యాసంగి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ భరత్ సింహా మొక్కజొన్న, ఆముదం, వేరుశనగ పంటలలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, ఆముదం పంటలో నామాల పురుగు, వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు అధికంగా ఉందని దీని నివారణ చర్యలు వివరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు ఉన్నారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం



ఉండవెల్లి: క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని బీజేపీ నాయకుడు రాజశేఖర్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఏ.బుడిదపాడులో కబడ్డీ పోటీలను సర్పంచు వీరుపాక్షి రెడ్డితో కలిసి ప్రారంభించారు. మొత్తం 32 జట్లు పోటీపడనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం రాజశేఖర్ శర్మ మాట్లాడుతూ క్రీడలతో బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచు వీరుపాక్షి రెడ్డి, ఉప సర్పంచు ఇమ్రాన్, గ్రామస్తులు రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

పంటలకు పందుల బెడద



శాంతినగర్: అడవి పందుల సంచారంతో మొక్కజొన్న రైతులు భారీగా నష్టపోతున్నామని, పందుల బెడద నుంచి పంటలను రక్షించాలని కొంకల రైతులు వేడుకుంటున్నారు. వడ్డేపల్లి మండలంలోని కొంకల గ్రామ శివారులో మొక్కజొన్న పంటలు వందల ఎకరాల్లో సాగుచేశామని, ప్రస్తుతం కంకి దశలో ఉందని పంటను అడవి పందులు నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అడవి పందుల బారి నుంచి పంటల రక్షించాలని కోరుతున్నారు.

ప్రగతి పనులపై సమీక్ష

మానవపాడు: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ రమణారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆయా గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఉపాధిహామీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయరెడ్డి, కార్యదర్శులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

● జెడ్పీ డిప్యూటీ సీఈఓ ముషాహిదాబేగం



శాంతినగర్‌లో ఆరోగ్య సిబ్బందికి సూచనలిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ ముషాహిదాబేగం

శాంతినగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ముషాహిదాబేగం అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామాన్ని ఆమె సందర్శించారు. గురువారం నుంచి కంటివెలుగు ప్రారంభమవుతుందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు. సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, మండల పంచాయతీ అధికారి తిరుపతన్న, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

గట్టు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్యాం సుందర్ కోరారు. మంగళవారం గట్టు, చిన్నోనిపల్లె గ్రామాల్లో ఎంపీడీఓ చెన్నయ్య, ఎంపీఓ మహేష్‌లతో కలిసి ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించి, ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డీపీఓ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి గట్టు, చిన్నోనిపల్లె గ్రామాల్లో కంటి వెలుగు ప్రారంభమవుతుందని తెలిపారు. కంటి పరీక్షలకు సంబంధించి గ్రామాల్లో చాటింపు వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, హరికృష్ణ, సందీప్, సర్పంచు ఉమాదేవి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం రైతువేదికలో రెండో విడత కంటి వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. చేపట్టవలసిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు చర్చించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రసూన కుమారి, మండల ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మీకాంత్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటివెలుగుపై మాక్ డ్రిల్

మానవపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగుపై మంగళవారం మండలంలోని గోకులపాడులో ఎంపీడీఓ రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, కార్యదర్శి ప్రియాంక వైద్యసిబ్బంది సత్యానారాయణ, చంద్రన్న, మహ్మద్‌బాషా, నరసింహులు పాల్గొన్నారు.

రాజోళి: మండల కేంద్రంలోని రైతు వేదికలో కంటి వెలుగు కార్యక్రమంపై ఎంపీడీఓ గోవిందు రావు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. సిబ్బందికి మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. కంటి వెలుగులో చికిత్స కోసం వచ్చే వారిని ఎలా పరీక్షించాలి, వారి వివరాలు ఎలా నమోదు చేయాలి అనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రసాద్ రావు, ఎంపీఓ ఖాజా పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

అయిజ: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని కమతంపేటలో రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గట్టు మండలం చిన్నోనిపల్లెలో..



రాజోళిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ..



అలంపూర్‌లోని క్యాతూర్ రైతువేదికలో..

గ్రామాల అభివృద్ధికి కృషి



అయిజలో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.5 లక్షలతో నిర్మించనున్న నాయీ బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రూ.5 లక్షలతో రైతు సంఘం కార్యాలయ భవన ప్రహరీ ఏర్పాటుకు, అదేవిధంగా రూ.5 లక్షలతో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 1వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాజోళి: సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం మండలంలోని మాన్‌దొడ్డి మాధవస్వామి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వృషభరాజముల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ సంస్కృతీ, సంప్రదాయాలను మరిచిపోవద్దన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, సర్పంచ్ సవారి, తిరుమల్, ఎంపీటీసీ మన్సూర్, పరమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలి



ఎర్రవల్లిచౌరస్తా: అర్హులందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని బీఎస్పీ నాయకుడు రాంబాబు కోరారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని మునగాల, నక్కలపల్లి, గ్రామాలను ఆయన సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠిన నిబంధనలతో ఎంతో మంది అర్హులకు పింఛన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిన్న నారాయణ, తదితరులు ఉన్నారు.

బీసీ జనాభా గణనపై నిర్లక్ష్యం తగదు



శాంతినగర్: బీసీ జనాభా గణనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదని బీఎస్పీ నాయకులు ఆకెపోగు రాంబాబు అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మండలంలోని రామాపురంలో కోటి సంతకాల సేకరణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బీసీ జనాభా గణన ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం జంతువులు, పశువులను లెక్కించే ప్రభుత్వాలు బీసీ జనాభా గణనపై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, కార్యకర్తలు ఉన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి



నిరసన తెలుపుతున్న వైద్య కార్మికులు

ఆత్మకూర్: ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ వద్ద కార్మికులతో కలసి నిరసన తెలిపారు. శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులకు జీఓ 60 ప్రకారం రూ.15,600 ఇవ్వాల్సి ఉండగా అందులో కోతలు పెడుతున్నారని ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టర్ వెంకటయ్య ఏజెన్సీ నిర్వాహకులు కోతలు పెట్టడంతో పాటు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. దీని కారణంగా కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బాలరాజు, పార్వతమ్మ, నాగమ్మ, సత్తార్, మోహినుద్దీన్, చెన్నమ్మ, బాలకిష్టమ్మ, శైలజ, వెంకటేష్, తిరుపతమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

క్రీడా మైదానాలకు స్థలాలు కరువు



సింగంపేటలో మహిళా సమాఖ్య భవనం ఎదుట క్రీడా మైదాన బోర్డు

అమరచింత: మండలంలోని సింగంపేట, చంద్రనాయక్‌తండాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో క్రీడా మైదానాల ఏర్పాటు చేయాలన్న లక్ష్యం అటకెక్కింది. రెవెన్యూ అధికారులు సింగంపేటలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసినా.. ఆ స్థలం క్రీడా మైదానం ఏర్పాటుకు అనువుగా లేకపోవడంతో క్రీడా మైదాన బోర్డును మహిళా సమాఖ్య భవనం ఎదుటటే ర్పాటు చేశారు. చంద్రనాయక్‌తండాలో ఎక్కడ ప్రభుత్వ స్థలం లేక పోవడంతో పట్టణ పరిధిలోకి వచ్చే వసతి గృహం మైదానంలో క్రీడా బోర్డును ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ పరంగా క్రీడా మైదానం కోసం స్థలాన్ని కొనుగోలు చేసి చంద్రనాయక్‌తండాలోనే ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు.



పట్టణ పరిధిలోని వసతి గృహ మైదానంలో చంద్రనాయక్‌తండా క్రీడాప్రాంగణ బోర్డు

టీఆర్ఎస్ పాలనలో అందరికి అన్యాయం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అయిజ: టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని పులికల్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అవినీతి, అరాచకం అధికమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు మోసపోతున్నారని ఆరోపించారు. అనంతరం బూత్ స్థాయి కమిటీలను నియమించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ ప్రతాప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మా.. ఆశీర్వదించు



అమ్మవారి ఆలయం ఎదుట బోనాలతో మహిళలు

ఉండవెల్లి: మండలంలోని శేరుపల్లె సుంకులమ్మ జాతర పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను స్వాగత తోరణాలు కట్టారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. కుండలలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. అమ్మా చల్లంగా చూడు అని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు నరెందర్ నాయుడు, మనోహర్, లింగా రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి హామీ పనులు



రికార్డులను తనిఖీ చేస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ పీడీ నాగేంద్ర

అయిజ: గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పారదర్శకంగా ఉండాలని అడిషనల్ డీఆర్‌డీఓ పీడీ నాగేంద్ర అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన రికార్డులు తనిఖీ చేశారు. అదేవిధంగా ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ఆధార్ కార్డు ఆధారంగానే డబ్బులు చెల్లించాలని, కూలీల ఆధార్ కార్డులను జాబ్‌కార్డ్‌లకు లింక్ చేయాలని ఆదేశించారు. ఆధార్ కార్డు నంబర్‌కు అనుసంధానం అయిన బ్యాంక్ ఖాతాలకు కేంద్రం ప్రభుత్వం నేరుగా డబ్బు జమచేస్తుందని వివరించారు. ఈనెల 20తేదీలోపు ఆధార్ కార్డు నంబర్‌లను అనుసంధానం చేయాలని ఉపాధి హామీ సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదిశిలా వాసుడికి వెండి వితరణ



పూజలు నిర్వహిస్తున్న భక్తుడు రాములునాయక్

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం జెడ్పీచైర్‌పర్సన్ సరిత, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు రంజిత్‌కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు శేషవస్త్రంతో సత్కరించి మెమెంటోను అందజేశారు. బెంగుళూరు పట్టణానికి చెందిన రాములు నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి 106 గ్రాముల వెండిని ఆలయచైర్మన్ ప్రహ్లాదరావుకు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, ఆలయ అర్చకులు మధుసూధనాచారి, రవిచారి, నాగరాజుశర్మ, చంద్రశేఖర్‌రావు, ధీరేంద్రదాసు, వెంకట్రాములు, వెంకటన్న రాముడు, నర్సింహులు, ఆంజనేయులు, నరేందర్, యాకోబు, పరుశరాముడు పాల్గొన్నారు.

ప్లంబర్, శానిటరీ వర్కర్ల కార్యవర్గం ఎన్నిక



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కార్మికశాఖ అధికారి మహేష్ కుమార్

గద్వాల అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను ప్లంబర్స్, శానిటరీ వర్కర్లు సద్వినియోగం చేసుకోవాలని కార్మికశాఖ అధికారి మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్లంబర్, శానిటరీ వర్కర్స్ సంఘం నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వాలు ప్లంబర్స్, శానిటరీ వర్కర్లకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అనంతరం ఆ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అఫ్జల్, ఉపాధ్యక్షుడిగా దాస్, కోశాధికారి ఖాజి గౌస్, సెక్రెటరీ ఆసిఫ్, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ ఖాజామైనుద్దీన్, ఎలక్ట్రికల్ సంఘం అధ్యక్షుడు మురళి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటేష్‌లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



గద్వాలలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్ఈ భాస్కర్

గద్వాల అర్బన్: పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను మంగళవారం జెడ్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విజయ నాయక్, డిప్యూటీ సీఈఓ ముషాయిదా బేగం, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి ఆనంద్, నాగరాజు, జయ రాములు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా విద్యుత్‌శాఖ ఉద్యోగుల 327యూనియన్ సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ ఎస్ఈ భాస్కర్, డీఈ లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అశోక్, ఉదయ్ కిరణ్, దేవేందర్, శ్రీనివాస్, పురుషోత్తం, మురళి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల క్రైం: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రంజన్‌రతన్ కుమార్ ఆయన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బీసన్న, సతీష్‌కుమార్, నాగేష్‌బాబు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు వ్యాప్తి



పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ సక్రియా నాయక్

అలంపూర్ రూరల్: మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించిందని దీని నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ సక్రియా నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాశబుపూర్ వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని కాశీపూర్, ర్యాలంపాడ్, శింగవరం యాసంగి సీజన్లో సాగు అయిన పంటలను క్షేత్ర స్థాయిలో ఏడీఏ పరిశీలించారు. అనంతరం పోర్టల్‌లో పంటల వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.